క్లుప్తంగా

6న హోమగుండం

టేకులపల్లి: ఈనెల 6న రాత్రి టేకులపల్లి మండలం కొత్తతండా(పి) గ్రామంలో అయ్యప్పల హోమగుండం, నగర సంకీర్తన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలు గురుస్వామి, అయ్యప్ప భక్త బృందం, ఆంజనేయ భక్త బృందం ఆధ్వర్యంలో మహాపడిపూజ ఉంటుందని అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కౌంటింగ్ కేంద్రం సమీపంలో ఉద్రిక్తత



కార్యకర్తలు పోలీసుల మధ్య తోపులాట దృశ్యం

పాల్వంచ: కౌంటింగ్ కేంద్రం సమీపంలో జరిగిన గొడవ ఉద్రిక్తతకు దారి తీసింది. బాణసంచా కాల్చే విషయంలో అడ్డుకున్న పోలీసులకు, టీడీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో వారిని ఒకరినొకరు తోసుకోవడంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. వివరాలు.. ఆదివారం పట్టణంలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో శాసనసభ ఎన్నికల కౌంటింగ్ జరుగుతోంది. కేంద్రం వైపు ప్రజలు వెళ్లకుండా అల్లూరి సెంటర్ వద్దే పోలీసులు బారీకేడ్లను ఏర్పాటు చేసి బందోబస్తు చేపట్టారు. కాగా సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపొందడంతో సంబురాలు జరుపుకునేందుకు అక్కడి టీడీపీతో పాటు పలు పార్టీల కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఈ క్రమంలో టీడీపీ నాయకులు బాణసంచా కాలుస్తున్నారు. దీనిని పోలీసులు అడ్డుకోవడంతో వారి వాగ్వాదం జరిగింది. వారు ఒకరినొకరు తోపులాడుకున్నారు. దీంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. ఈ ఘర్షణలో సీఐలు ముత్యం రమేశ్, వినయ్‌కుమార్, ఎస్ఐ రాము, పలువురు ఎస్ఐలు, ఇతర పోలీస్‌లు ఉండగా సంక్రాంతి రవి, నల్లమల్ల వేణులతో పాటు పలురికి గాయాలయ్యాయి. అనంతరం సీఐలు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. అనంతరం టీడీపీ నాయకులు అక్కడే రోడ్డుపై బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే 144 సెక్షన్ అమల్లో ఉందని వారిని సముదాయించడంతో ధర్నా విరమించారు. కొద్ది సేపటికి ఎమ్మెల్యేగా గెలుపొందిన కూనంనేని సాంబశివరావు విజయోత్సవ ర్యాలీ ప్రారంభం కావడంతో ఆయనకు అల్లూరి సెంటర్ వద్ద నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో కూనంనేని మాట్లాడుతూ.. తాను మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పడంతో ర్యాలీ కొనసాగింది.

టీవీలకే అతుక్కుపోయిన కార్యకర్తలు

పాల్వంచ: ఎన్నికల ఫలితాలు ఆదివారం ఉత్కంఠభరితంగా సాగాయి. ప్రజలు, అభ్యర్థులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఫలితాల తీరు వీక్షించేందుకు ఉదయం నుంచే టీవీలకు అతుక్కుపోయారు. ఫలితాల సరళిని లెక్కేస్తూ గడిపారు. ఫలితాల అనంతరం పార్టీ కార్యాలయంలో అభిమానులు కేరింతలతో సంబురాలు జరుపుకున్నారు.

సీపీఐ, కాంగ్రెస్ విజయభేరి

కొత్తగూడెంఅర్బన్: పాల్వంచ అనుబోస్ కళాశాలలో ఆదివారం ఎన్నికల కౌంటింగ్ జరిగింది. కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 1,86,378 ఓట్లు పోలయ్యాయి. కూనంనేని సాంబశివరావుకు 80,336 ఓట్లు వచ్చాయి. ఈయన తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుపై 26,547 ఓటర్ల అధిక్యంతో విజయం సాధించారు. పోలైన ఓట్ల వివరాలు..

అభ్యర్థి	పార్టీ	పోలైన ఓట్లు	అభ్యర్థి	పార్టీ	పోలైన ఓట్లు
యెర్రా కామేష్	బీఎస్పీ	1,879	కె.నాగేశ్వరరావు	స్వతంత్ర	455
వనమా వెంకటేశ్వరరావు	బీఆర్ఎస్	37,555	కె.సరిత	స్వతంత్ర	593
కూనంనేని సాంబశివరావు	సీపీఐ	80,336	జి.సత్యనారాయణ	స్వతంత్ర	309
జలగం వెంకట్రావ్	ఫార్వర్డ్‌బ్లాక్	53,789	యు.చెన్నయ్య	స్వతంత్ర	437
జీవన్ కొప్పుల	ధర్మసామాజ్	261	తాండ్ర వెంకటేశ్వర్లు	స్వతంత్ర	836
తల్లాడ వెంకటేశ్వర్లు	ఏడీఆర్‌పీ	1,710	టి.రాంబాబు	స్వతంత్ర	766
పి.ప్రవీణ్‌కుమార్	యువధర్మ	322	డి.శేషగిరిరావు	స్వతంత్ర	130
ఎం.వెంకటనర్సరెడ్డి			ఎస్.నర్సయ్య	స్వతంత్ర	163
	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	102	బి.వెంకట్రావ్	స్వతంత్ర	228
శ్రీనివాసరావు.కె	బీసీయూపీ	414	కె.బుచ్చయ్య	స్వతంత్ర	202
ఎస్.కోటేశ్వరరావు	జీడీపీ	261	ఎం.శ్రీనివాస్	స్వతంత్ర	484
లక్కినేని సురేందర్‌రావు	జనసేన	1,945	ఎస్.రమణారెడ్డి	స్వతంత్ర	115
ఏ.రామలింగేశ్వరరావు	ఇండిపెండెంట్	232	బి.రమేష్	స్వతంత్ర	410
షేక్ ఆజామ్	స్వతంత్ర	652	కె.లెనిన్	స్వతంత్ర	482
ఇమాంది ఉదయ్‌కుమార్			జి.వేణుగోపాల్‌రెడ్డి	స్వతంత్ర	309
	స్వతంత్ర	886	ఎం.శ్రీనివాసరెడ్డి	స్వతంత్ర	230
			నోటా	నోటా	1427

భారీ మెజారిటీతో కోరం కనకయ్య

ఇల్లెందురూరల్: ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,19,569 ఓట్లకు గాను 1,76,840 ఓట్లు పోలయ్యాయి. ఆదివారం జరిగిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ప్రత్యర్థి బానోత్ హరిప్రియపై 57,309 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అభ్యర్థుల వారీగా పోలైన ఓట్ల వివరాలు...



టేకులపల్లిలో విజయోత్సవంలో కోరం కనకయ్య

అభ్యర్థి	పార్టీ	పోలైన ఓట్లు	అభ్యర్థి	పార్టీ	పోలైన ఓట్లు
కోరం కనకయ్య	కాంగ్రెస్	1,09,171	మూత్తి ముత్తయ్య	స్వతంత్ర	812
బానోత్ హరిప్రియ	బీఆర్ఎస్	51,862	జి. సాయికుమార్	స్వతంత్ర	729
రవీంద్రనాయక్	బీజేపీ	2,507	మెస్సు ఉషారాణి	స్వతంత్ర	639
దుగ్గి కృష్ణ	సీపీఎం	2,103	కోడి నాగరాజు	గోండ్వానా దండకారణ్య	419
మోకాళ్ల కృష్ణ	స్వతంత్ర	1,694	ముక్తి రాజు	స్వతంత్ర	377
నోటా	నోటా	1,397	జారె భిక్షమయ్య	ఆదాబ్ పార్టీ	340
గుమ్మడి అనురాధ	స్వతంత్ర	1,370	అరెం విజయ్‌కుమార్	స్వతంత్ర	308
పోలెబోయిన రవి	స్వతంత్ర	1,207	వాసం రామకృష్ణ	భారతీయ చైతన్య యువజన పార్టీ	194
బాదావత్ ప్రతాప్	బీఎస్పీ	1,133	లాకావత్ ప్రసాద్	విద్యార్థుల రాజకీయ	172
చీమల వెంకటేశ్వర్లు	ఫార్వర్డ్ బ్లాక్	1,075	రమణాల లక్ష్మయ్య	బహుజన ముక్తి	145

ఈసారి చరిత్ర తారుమారు !

ఇల్లెందు: ఇల్లెందుకు అనాదిగా ఒక నానుడి ఉండేది. ఈసారి ఆ నానుడిని తిరగ రాశారు ఇల్లెందు ఓటర్లు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి భిన్నంగా ఇక్కడి ఓటర్లు ప్రతిపక్షానికి గెలిపిస్తూ వచ్చారు. కానీ ఈసారి అక్కడా.. ఇక్కడా ఒకే పార్టీ అదీ అధికారంలో ఉన్న పార్టీకి పూర్తి మెజార్టీ లభించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగా ఇల్లెందులోనూ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య అత్యధిక మెజార్టీతో గెలుపొంది చరిత్రను సృష్టించారు. 1978లో సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా తరుపున చాపల ఎర్రయ్య గెలిచారు. 1983లో 1985, 1989లో గుమ్మడి నర్సయ్య ప్రజాపంథా నుంచి ఎమ్మెల్యే అయ్యారు.

కాంగ్రెస్ అధికారంలో ఉంది. 1994లో సీపీఐ అభ్యర్థి ఊకె అబ్బయ్య, 1999లో గుమ్మడి నర్సయ్య గెలుపొందగా టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2004లో గుమ్మడి నర్సయ్య ఎన్డీ నుంచి గెలుపొందగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. 2009లో ఊకె అబ్బయ్య టీడీపీ నుంచి గెలువగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. 2014లో కోరం కనకయ్య కాంగ్రెస్ నుంచి గెలువగా రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలో ఉంది. 2018లో హరిప్రియ కాంగ్రెస్ నుంచి గెలుపొందగా రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. ఈసారి మాత్రం అందరి అంచనాలకు తలకిందులు చేస్తూ ఇల్లెందులో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా ఈసారి తీర్పు రావటం పట్ల అందరి ఆలోచనలు తారుమారయినట్లయింది.

రౌండ్ల వారీగా పోలైన ఓట్లు

కొత్తగూడెంఅర్బన్: పాల్వంచ అనుబోస్ కళాశాలలో ఉదయం 8 గంటల నుంచి ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైంది. 19వ రౌండ్ల లెక్కింపు సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు 79,187 ఓట్లు పోలయ్యాయి. 26,214 వేల మెజార్టీ వచ్చింది. ప్రతీ రౌండ్‌లోనూ సీపీఐ అధిక్యం కొనసాగించింది.

రౌండ్లు	సీపీఐ	బీఆర్ఎస్
01	4644	1624
02	10,493	4,101
03	15,671	6,471
04	22,240	8,677
05	27,388	10,940
06	33,128	13,695
07	38,432	17,024
08	42,693	20,524
09	46,719	23,495
10	49,645	26,556
11	52,584	30,055
12	55,116	32,618
13	58,378	36,397
14	61,832	39,973
15	65,910	43,785
16	68,719	46,515
17	73,288	49,520
18	78,800	52,710
19	80,336	52,973

ఇల్లెందురూరల్: ఇల్లెందు నియోజకవర్గ పరిధిలో మొత్తం 241 పోలింగ్ బూత్‌ల పరిధిలో మొత్తం 2,19,569 ఓట్లు ఉండగా 1,76,840 పోలయ్యాయి. ఆయా ఓట్లను 18 రౌండ్లుగా విభజించి ఎన్నికల అధికారులు లెక్కించారు. రౌండ్ల వారీగా ప్రధాన అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు.

రౌండ్లు	కనకయ్య	హరిప్రియ
01	5,720	3,190
02	6,251	2,217
03	6,075	3,017
04	5,076	1,686
05	5,831	2,103
06	6,165	2,174
07	6,510	2,547
08	4,947	2,735
09	5,996	2,587
10	7,732	2,169
11	5,959	4,399
12	4,467	4,465
13	6,768	4,162
14	7,537	2,744
15	5,798	2,645
16	7,132	3,711
17	6,771	3,679
18	1,369	786
పోస్టల్ బ్యాలెట్	1,582	402
మొత్తం	1,09,171	51,418

'327' కార్యాలయంలో కేక్ కటింగ్



కేక్ కట్ చేస్తున్న మజీద్

పాల్వంచ: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలోకి రావడం పట్ల కాంగ్రెస్ అనుబంధ విద్యుత్ కార్మిక సంఘం (327) కార్యాలయంలో సంబురాలు జరిపారు. ఆదివారం కార్యాలయ ఆవరణలో జెన్‌కో కార్యదర్శి ఎంఏ.మజీద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉబ్బన కృష్ణమూర్తి యూనియన్‌లో చేరారు. అనంతరం కూనంనేని సాంబశివరావును విజయోత్సవ ర్యాలీలో కలిసి పూలమాలతో సత్కరించారు. రీజనల్ అధ్యక్ష కార్యదర్శులు కె.భిక్షపతి, లక్ష్మణ్‌రావు, సత్యం, బాబు, షఫి ఉల్లాఖాన్, రాజ శ్రీనివాస్, విజయరాం, శ్రీదేవి, రమణ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం గెలిచింది..



ఫలితాల అనంతరం కౌంటింగ్ కేంద్రం వద్ద మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణలో పదేళ్లుగా ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. పాలకులు ప్రజల మనోభావాలను దెబ్బతీశారని సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. తుది రౌండ్ ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చి మాట్లాడారు. ప్రజలు దేనినైనా సహిస్తారు గాని అణిచివేత, నిరంకుశ ధోరణిని తట్టుకోలేరని రుజువయిందన్నారు. కేసీఆర్ ఉద్యమ పార్టీ నుంచి అధికారంలోనికి వచ్చి ఉద్యమాలను అణివేయడం దుర్మార్గమని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాజకీయ నాయకులను కొనుగోళ్లు చేసే పద్ధతికి కేసీఆర్ తెరలేపారని అన్నారు. ఈ ఎన్నికల్లో కింద స్థాయి నుంచి పైస్థాయి వరకు కొనుగోలు చేయడానికి గ్రానైట్ వారిని రాజకీయాల్లో దింపి, పశువులను కొనుగోలు చేసిన విధంగా కొనుగోలు చేశారని, దానికి చెంపపెట్టుగా ప్రజలు తీర్పు ఇచ్చారని చెప్పారు. ప్రజాస్వామ్యమే గెలుస్తుంది, ప్రజాస్వామ్యాన్ని అణిచివేయాలని చూసే వారికి గతంలో ఏ గతి పట్టిందో ప్రస్తుతం కేసీఆర్‌కు కూడా అదే గతి పట్టిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించామని, సీపీఎంను తప్పు పట్టడం లేదని, వారి నిర్ణయాన్ని కూడా స్వాగతిస్తామని, వారు 19 స్థానాలలో పోటీ చేసి కొత్తగూడెంతో పాటుగా 20 స్థానాలు అని చెప్పడం వారి పరిపక్వతకు ధన్యవాదాలు అన్నారు. సీపీఐ, కాంగ్రెస్ పొందిక రాష్ట్రంలో మంచి ప్రభావం చూపించిందని, పొందికలో ఒక్క స్థానానికి పరిమితమయ్యామని, కానీ ఎన్ని గెలిపిస్తాం, ఎన్ని ఓట్లు వచ్చే విధంగా చేస్తామనేది తెలిసిందన్నారు. కాంగ్రెస్ పథకాలు కూడా బాగా పని చేశాయని, కాంగ్రెస్‌కు శాసనసభ్యుడిగా మద్దతు ఇస్తానని వివరించారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశాను.

ఇంటిబాట పట్టిన జలగం, వనమా

పాల్వంచ: బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావ్‌లు ఆదివారం ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కౌంటింగ్ పూర్తికాక ముందే మధ్యలోనే ఇంటికి వెళ్లిపోయారు. 19వ రౌండ్‌లో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, 80,336 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు 37,555 ఓట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగంకు 53,789 ఓట్లు సాధించారు. కూనంనేనికే మెజార్టీ వస్తుండడంతో వనమా, జలగం మధ్యలోనే కౌంటింగ్ కేంద్రం నుంచి ఇళ్లకు వెళ్లిపోయారు.





కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోతున్న వనమా వెంకటేశ్వరరావు, జలగం వెంకట్రావు

మెజార్టీ కంటే హరిప్రియకు తక్కువ ఓట్లు



కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోతున్న హరిప్రియ, ఆమె భర్త హరిసింగ్

ఇల్లెందు: పాల్వంచలోని అనుబోస్ కళాశాలలో ఆదివారం జరిగిన కౌంటింగ్‌లో 2,19,659 ఓట్లకు గానూ 1,74904 ఓట్లు పోల్ కాగా, హరిప్రియకు 51,862 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 1,09,171 ఓట్లు లభించాయి. కనకయ్యకు లభించిన మెజార్టీ కంటే కూడా తక్కువ ఓటు రావటంతో హరిప్రియ వర్గం జీర్ణించుకోలేక పోతోంది. ఇంటింటి ప్రచారంతో పాటు స్వయంగా సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఇల్లెందులో ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంతో పాటు మండలాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వలసను ప్రోత్సహించి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారు. నియోజకవర్గ బాధ్యతలను ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు అప్పగించారు. పలు దఫాలు నియోజకవర్గంలో పర్యటించి వివిధ పార్టీల నేతలను కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేర్పించారు. అయినా ఓటమి చెందటం ఆ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. హరిప్రియ ఆమె భర్త హరిసింగ్ ఓటమి భారంతో కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుదిరిగారు.

పటిష్ట భద్రత నడుమ ఫలితాలు

పాల్వంచ: పట్టణంలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలను ఆదివారం లెక్కించారు. ఈ సందర్భంగా పోలీస్ బలగాలు అడుగడుగునా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అల్లూరి సెంటర్ నుంచే వాహనాలను అనుమతిని నిలిపివేశారు. పాస్‌లు ఉన్న వారిని మాత్రమే కళాశాల రోడ్డుకు అనుమతించారు. అల్లూరి సెంటర్, కళాశాల గేటు, కౌంటింగ్ కేంద్రం ముందు మూడు సార్లు పాస్‌లను పరిశీలించడటం గమనార్హం. అక్కడికి వచ్చిన వాహనాలను కౌంటింగ్ కేంద్రం బయటి ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయించారు.

భోజన ఏర్పాట్లు...

కౌంటింగ్ కేంద్రానికి వచ్చిన అధికారులకు, సిబ్బందికి, పోలీస్, అన్ని శాఖల సహాయకులు, మీడియాకు ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కేంద్రం పక్కనే పెద్ద ఖాళీ స్థలంలో సుమారు మూడు వేల మందికి భోజన ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరేట్ ఏఓ గనియా నాయక్ తెలిపారు. ఉదయం ఆరు గంటలకే సిబ్బంది రావడం రాత్రి వరకు విధుల్లో ఉండటంతో తాగునీరు, టీ, స్నాక్స్ ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకున్నారు.



కౌంటింగ్ కేంద్రం వద్ద భోజన ఏర్పాట్లు

కూనంనేని గెలుపుతో సంబరాలు



పాల్వంచ: పట్టణంలో కూనంనేని విజయోత్సవ ర్యాలీ

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపొందారు. ఈ మేరకు కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలలో ఆదివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పాల్వంచ పట్టణంలో ప్రారంభమైన ర్యాలీ కొత్తగూడెం శేషగిరి భవనం వరకు చేరుకుంది. పాల్వంచ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఓపెన్ ట్యాప్ జీప్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. చుంచుపల్లి మండలంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయం నుంచి పాల్వంచ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు శుభకాంక్షలు తెలిపారు. కూనంనేని గెలుపు సందర్భంగా లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం పట్టణంతోపాటు, చుంచుపల్లిలో బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, స్వీట్లు పంచుకుంటూ సంబరాల్లో పాల్గొన్నారు.

పాల్వంచ: ఉత్కంఠ నడుమ ఫలితాలు వెల్లడి కావడంతో కార్యకర్తల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆయా అభ్యర్థులు విజయం సాధించడంతో సంబురాల్లో మునిగి తేలారు. పట్టణంలోని కౌంటింగ్ కేంద్రం వద్ద అల్లూరి సెంటర్ వద్ద జిల్లాలోని నలుమూలల నుంచి పలు పార్టీల నాయకుల అనుచరులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున చేరుకున్నారు. ఫలితాలు వెల్లడి కావడంతో నియోజకవర్గ అభ్యర్థుల అనుచరులు సంబురాలు చేపట్టారు. పార్టీ జెండాలు పట్టుకుని కేఎస్‌పీ రోడ్‌లో ర్యాలీలు నిర్వహించారు. రంగులు జల్లుకున్నారు. రోడ్డుపై బాణసంచా కాల్చి కేరింతలు కొట్టారు. పాల్వంచలోని కాంగ్రెస్, సీపీఐ పార్టీల కార్యాలయాల ఎదుట కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.

సుజాతనగర్: కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం సాధించడంతో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, వీర్ల రమేష్, జక్కుల రాములు, కొమారి హనుమంతరావు, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆదివారం కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. మండలంలోని అన్నా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, రంగులు చల్లుకొని, బాణసంచా కాల్చారు. మండల కేంద్రంలో భారీ నిర్వహించారు. భోజ్యాతండాలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ ఎంపీపీ లావుడ్యా సోనీ ర్యాలీలో పాల్గొనడం విశేషం. లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూదన్‌రావు, రోకటి సురేష్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, లేళ్ల గోపాల్‌రెడ్డి, నున్నా రంగారావు, దుద్దుకూరి సుమంత్, చౌడం నరసింహారావు, నర్వనేని పుల్లారావు, యల్లంకి పుల్లయ్య, బానోత్ లాలు నాయక్, రామిశెట్టి రాంబాబు, ముత్తినేని రామయ్య, బొడ్డు కృష్ణయ్య, కొదుమూరి కోటేశ్వరరావు, దుద్దుకూరి నరసింహారావు, జవ్వాజి వీరరాఘవులు, పోతురాజు నాగరాజు, గాదె కృష్ణయ్య, చింతా జగన్నాథం, లకావత్ లచ్చు నాయక్, గుగులోత్ రాంబాబు, ప్రియాంక, బానోత్ ధర్మా, రామిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సుజాతనగర్: నరసింహాసాగర్‌లో...





జూలూరుపాడు: భేతాళపాడులో..., కొత్తగూడెంటౌన్: బాణసంచా కాల్చుతున్న నాయకులు

'కోరం' గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సాహం

ఇల్లెందురూరల్: రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఘన విజయం సాధించడం, ఇల్లెందులో ఆ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం మధ్యాహ్నం నుంచి రంగులు చల్లుకుంటూ సంబురాల్లో మునిగిపోయారు. తుది ఫలితం ప్రకటించిన వెంటనే ఇల్లెందు మండల, పట్టణ పరిధిలో కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచారు. సుభాష్‌నగర్ నుంచి పట్టణంలోని బస్టాండ్ ఏరియా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు కూడళ్లలో టపాసులు కాల్చి నినాదాలు చేశారు. దారి పొడవునా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు జానీ, డానియల్, పులి సైదులు, చిట్టిబాబు, మెట్టెల కృష్ణ, నర్సింహారావు, ఆళ్ల నాగేశ్వరరావు, జెమిని, పూనెం సురేందర్, సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము మహేష్, కల్తి పద్మ, స్వాతి పాల్గొన్నారు.





టేకులపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు, ఇల్లెందురూరల్: రంగులు చల్లుకుంటున్న కార్యకర్తలు

టేకులపల్లి: ఇల్లెందు నియోజకవర్గం కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందం అంబరాన్నంటింది. ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ, కార్ల ర్యాలీ తీస్తూ ప్రదర్శన నిర్వహించారు. టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో కనీవిని ఎరుగని రీతిలో భారీ మెజారిటీతో విజయం సాధించిన కోరం కనకయ్య కౌంటింగ్ నుంచి బయలుదేరి సులానగర్, టేకులపల్లి సెంటర్లలో అందరికీ కృతజ్ఞతలు తెలియజేసి అభివాదం చేస్తూ హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

వెలవెలబోయిన కార్యాలయాలు





బోసిపోయిన వనమా, జలగం క్యాంప్ కార్యాలయాలు

కొత్తగూడెంరూరల్: ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసి ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు క్యాంప్ కార్యాలయం నాయకులు, కార్యకర్తలు లేక వెలవెలబోయింది. అదేవిధంగా జలగం వెంకట్రావు కూడా ఓడి పోవడంతో నాయకులు, కార్యకర్తలు క్యాంప్ కార్యాలయం వైపు ముఖం చూపలేదు. ఇళ్లకే పరిమితమయ్యారు.